# సింగిల్ పేజీ కథలు

## కాలం మారింది!


**రాజారావు రిటై ్డ చీఫ్ ఇంజనీరు. పెద్ద ఉద్యోగం చెయ ్డమేకాక, ఒక్కగా నొక్క కొడుకు అ మెరికాలో ఒక పెద్ద కంపెనీల సాఫ్ట్‌వేర్ ఇంజనీరుగా పని ్తుండడం వలన సహజంగా అహం కారి. కొడుకు పె ) చేసేస్తే తన బాధ్యత తీరి తుందని, ఎన్నో సంబంధాలు చూసేరు కానీ, ఒకటీ ఆయ స్టేటస్‌కి తగ్గది దొరకడం లే . ఎన్నో మ్యారేజి బ్యూరోలకి వెళ్ళి తన శాయశక్తులా ప్రయ త్నిస్తూనే వున్నాడు.**

ఆఖరికి ఒకరోజు ఒ మ్యారేజి బ్యూరోలో తన పుత్రరత నికి అన్నివిధాలా సరితూగే సంబం ం కనిపించింది. ఇక ఆయన సంత షానికి అవధుల్లేవు.

వధువు ఇంజనీరింగు ్యాసై, ఒక ప్రయివేటు కంపెనీలో ఉద్యోగం చేస్తోంది. తండ్రి పెద్ద బ ంకు ఆఫీసరు. పిల్ల ఫోటో కూడా ాడముచ్చటగా వుంది. ఇంకేం, అన్ని వరాలు తీసుకుని ఇంటికి హుటాహుట బయులుదేరి భార్యామణికి శుభవార్త తెలియజే డు.

''అయితే ఆలస్యం ఎం ుకు వెంటనే జాతకం పంపమని ఫోను చేయండి' భార్య సలహా.

''అయితే ఒక కప్పు స్ట్రాంగ్ కాఫీ కొట్టించు త్రాగేసి చేస్తా'' ఆయనకి తన కొడుకు పెళ్ళయిపోయినంత సంతోషంగా వుంది. సరే, భార్య కాఫీ అందివ్వగానే త్రాగేసి, ఫోను చేసేడు.



''ఇది చంద్రశేఖర్‌గారిల్లేనాండీ!''

''అవును! ఎవరు కావాలి?'' అవతల ఆడ గొంతు.

''నేను రాజారావు రిటైర్డ్ చీఫ్ ఇంజనీరు మాట్లాడుతున్నా!' మీరెవరు మాట్లాడుతున్నారో తెలుసుకోవచ్చా?''

''నేను వాళ్ళమ్మాయి శి ి మాట్లాడుతున్నా!'' అమ్మో ్రైక్ సాక్షాత్తూ వధువే వచ్చేసిందే. ఒక్క నిమిషం తత్తరపడ్డారు రాజారావు.

''ఏం లేదమ్మా! వారమ్మాయి వివాహానికుందని ఇప్పుడే మ్యారేజి బ్యూరోలో చూసొచ్చేను. ఆ విషయం కనుక్కుందామని..'' నసిగేరు రాజారావుగారు.

''అవునండీ! ఆ అమ్మాయిని నేనే మాట్లాడుతున్నాను. ఏం కావాలి చెప్పండి''

''ఏం లేదమ్మా! మీ నాన్నగారొచ్చేక నీ ఫోటో, జాతకం పంపించమని చెప్పు. మా అబ్బాయికి నచ్చితే, నిన్ను చూడడానికి వస్తాము'' చెప్పేరు రాజారావుగారు.

''మేమే ఎందుకు పంపాలండీ? మీ అబ్బాయి ఫోటో, జాతకం పంపండి. నాకు నచ్చితే మీ అబ్బాయిని చూడడానికి మేమే వస్తాం'' ఈ మాటలకి హతాశుడయ్యేడు రాజారావుగారు. కోపాన్ని దిగమ్రింగుకుని,

''అది మన ఆచారం కాదుకదమ్మా!'' అన్నారు.

''ఏంటండీ ఆచారం? పూర్వ కాలం పెళ్ళికొడుకుల కోసం వధువు తండ్రి చెప్పులరిగేలా తిరిగేవారు. మరి ఇప్పుడో మీరే మా అడ్రసు వెదుక్కుని మాకు ఫోను చెయ్యలేదూ?'' అడిగింది శిరీష నవ్వుతూ.

పోనీకదా అని ఫోను చేస్తే ఇంత లోకువ కడుతుందా? ఆడపిల్లకి ఎంత అణుకువ వుండాలి? ఆవేశాన్ని అణుచుకుంటూ ఫోను పెట్టేసి 'కాలం మారింది' అనుకుంటూ సోఫాలో కూలబడ్డాడు రాజారావు.

**-బులుసు రాధాకృష్ణమూర్తి**
(విజయవాడ)

## ఏది ధర్మం

**"అమ్మా! బుక్కె ్య్యి బాంచన్! నీకాల్మొక్త!" బయటి నుండి ఓ పదేళ్ల కుర్రాడి కేక.**

పిల్లలు స్కూల్‌కు వెళ్ళే ్డావుడిలో ఉన్నారు. వాళ్లకు టిఫిన్ తయారు స్తోంది మా ఆవిడ.

'చిన్నా! ఈ రెండు దోసెలు వాడికి వేసిరా!'' అంత తొందరలోనూ దయార్ద్ర హృదయంతో మా ఆవిడ అంది. మధ్యలో నేను కల్పించుకుని ''ఆఫీసుకు వెళ్ళాల్సిన నన్నూ, స్కూల్‌కి వెళ్ళాల్సిన పిల్లల్నీ వదిలేసి బిచ్చగాడికి వేస్తానంటావే'' కసురుకున్నట్లుగా అనేశాను.

''మీకు దయా, జాలీ ఎలాగూ లేవు. నన్ను కూడా అలాగే ఉండమంటారా? రెండు దోసెలు వాడికి వేసినంత మాత్రాన కొంపలేం అంటుకుపోవు, మీ ఆస్తిపాస్తులేం తరిగిపోవు'' రుసరుసలాడుతూ ఆవిడే వెళ్లి రెండు దోసెలు వాడికి వేసి వచ్చింది.

''అది కాదోయ్! వాడికి వేస్తే మన సొమ్మేం తరిగిపోదు. కానీ పదేళ్ల వయసునుండే వాడు అడుక్కోవడానికి అలవాటుపడి జీవితాంతం అదే వృత్తికి అంకితమయిపోతాడు. తేరగా వస్తే తినడానికి, పన్చేసి సంపాదించుకు తినడానికి తేడా కనపడదు మరి! ఒక విధంగా మనమే వాడిని సోమరిగా

తయారు చేసివల్లవుతుంది మా ఆవిడకు నచ్చ చెప్ప ప్రయత్నం చేశాను.

''ఆ! మనం వేయక ోతే పక్కింటివాళ్ల వేస్తారు. అయినా మీ పిసినా తనం కాకపోతే మనం తినకుండా వాడికి వేస్తున్నా గా? మనం తింటేనే చాలదండి. కాస్త దానం, ధ ర్మం చేస్తే తప్పేంటి? మరది పుణ్యం కూడానూ రివర్సు గేరు వేసింది మా ఆవిడ.

ఆవిడ ధ్యాస ఆవిడదే! మాట ల్లోని అర్థం గ్రహించదు. ాటికైనా ఆమెకు తెలిసేట్లు చేయా నుకుని టైం చూశాను. గబగబా నాలుగు దోసెలు తినేసి ఆఫీసుకు వెళ్ళిపో యాను.

★ ★ ★

ఫంక్షన్ పూర్తయ్యేసరి రాత్రి పది గంటలయ్యింది. అన్నీ ర్దుకుని మా ఆవిడ పడగ్గదికొచ్చే కి పద కొండు దాటింది.

''పనులన్నీ పూర్తయి య్లేనా?'' అడిగాను.

''ఆ ప్రొద్దున వంట పాత్రలు శుభ్రం చేసి టెంట్ ాస్‌కు పంపిస్తే!''

బాగా అలిసిపోయి ంగుతో ముఖం తుడుచుకుంటూ ్చి అలా మంచంలో ఒరిగిపోయింది

★ ★ ★

మర్నాడుదయమే మేం నిద్ర లేచేసరికి ఇంటి ముందు పది, పదిహేనుమ ది పిల్లలూ, పెద్దలూ పాత్రలు చేత్తోపట్టుకుని రెడీ ా ఉన్నారు. ''అమ్మా చద్దన్నముంటే వేయండి త !'' అని ఒకడు.

''వేస్తారు లేరా మిగిలి ది వాళ్లేం చేసుకుం టారు'' అని మరొకడు మ ట్లాడుకుంటున్నారు.

ుక్కున నాకో ఐడియా మెరిసింది.

''ఏమోయ్ నిన్నంతా పనితో బాగా అలసిపో ూవ్! ఆ వంట పాత్రలన్నీ అలాగే ఉన్నాయ్ కదా! ్కంతా పాత్రలతో సహా వచ్చేశారు. మిగిలిన పదా ్థలన్నీ వాళ్లకిచ్చేసి ఆ వంట పాత్రల్ని కడిగివ్వ ంటే సరి! పనికి పనీ పూర్తవుతుంది, దానం



ేసిన తృప్తీ నీకు మిగులుతుంది'' అన్నాను.

''అవునండీ! అవన్నీ శుభ్రం చేసే ఓపిక, త్తువ నాకిప్పుడులేదు. ఎలాగూ పదార్థాలు చాలా ిగిలాయ్. అవన్నీ వాళ్ళకిచ్చేసి పాత్రల్ని కడిగేయ ని చెబుతాను'' అని చెప్పి వాళ్లను పనికి పురమా ుంచే ప్రయత్నం చేసింది.

కానీ పదార్థాల్ని తీసుకెళ్ళడాన్కి సిద్ధంగా ఉన్న వాళ్లు, పనికి మాత్రం ససేమిరా అనే సరికి తెల్లబో వడం మా ఆవిడ వంతయ్యింది. ''ఇదేమిట్రా ప్రతిరోజూ మీకు వేడి వేడి టిఫిన్లు పెడుతున్నాను, అన్నం వేస్తున్నాను. ఈ ఒక్కరోజు ఈ కాస్త పని చేయడానికి వెనుకాడుతున్నారు. ఈ ఒక్కరోజు పనిచేయడం వల్ల మీ ఒళ్లేం కరుగు తుందా? విరుగుతుందా?'' చెడా మడా తిట్టేసి బాధతో లోనికి వచ్చే సింది.

''చూడవోయ్! దానం చేయడం మంచిదే, కాదనను. కానీ అపాత్ర దానం చేయవద్దు. వృద్ధు లకీ, వికలాంగులకీ, అనాథలకీ దానం చేస్తే తప్పులేదు. వీళ్లు చూశావా పని చేసే శక్తి ఉండి కూడా ముందుకు రాలేకపో యారు. సోమరులై తేరగా వస్తే తిందామనుకునే వీళ్లకి పని సంస్కృతి తెలియదు. మనం దానం చేసుకుంటూ పోతే వాళ్లకి అదే అలవాటవుతుంది. పని చేసి సంపాదించిన తిండి తింటే ఎంత తృప్తిగా ఉంటుందో వాళ్లకి తెలియ జెప్పాలి. ప్రతి ఒక్కరూ అలా చేస్తే ఈ దేశంలో ముష్టివాళ్ల సంఖ్యను తగ్గించవచ్చు'' చిన్నపాటి లెక్చరిచ్చి నంత పన్చేశాను.

''అవునండీ! ఇకమీదట అర్హులకే తప్ప అన్యు లకు దానం చేయను'' అంటూ వంట పాత్రల వైపు కదిలింది మా ఆవిడ.

**-కలువకోట నరసింహస్వామి**
(జగిత్యాల)

